

**బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన**

2లో


# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd




**బిసి రిజర్వేషన్లతో నీకేం సంబంధం**

2లో


Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 194 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 12 జులై 2024


## యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

- రోహిత వేములను అడ్డుకున్న వారికి అందలం
- బెదరింపులకు పాల్పడ్డ రామచంద్రరావుకు బిజెపి పదివి
- దళితులు, ఆదివాసీలను అణగదొక్కేవారికి పదవులు
- ఢిల్లీలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



**న్యూఢిల్లీ,జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):** హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు దిల్లీలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ- యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ- వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ- సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటు-ంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. యూనివర్సిటీలపై పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఏఎస్ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్‌రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూనివర్సిటీ- నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం చర్యలను మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల మిగతాది 2లో...



## హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

- హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు
- హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పవన్

**హైదరాబాద్, జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):**

విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు- చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందని మిగతాది 2లో...

## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు

- కేబినెట్ నిర్ణయాలు..అసెంబ్లీ ఆమోదించిన వివరాలు అందచేత
- కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పులతడక
- విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి హరీష్‌రావు



**హైదరాబాద్,11(పీసీడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్‌కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఆరుసారు మిగతాది 2లో...



## 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలి

మోహన్ భగవత్ వ్యాఖ్యలు

మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు

భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్

2లో

## పన్ను ఎగవేతలు అడ్డుకోవడానికి టెక్నాలజీ ఉపయోగించండి

పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి

అధికారులకు సిఎం చంద్రబాబు సూచన



2లో

## తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

తుంగతుర్తిలో ప్రారంభించనున్న

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ

94,72,422కు చేరనున్న రేషన్ కార్డుల సంఖ్య



2లో

## అమెరికా స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### తాజ్ కృష్ణ హెూటల్‌లో అమెరికా స్వాతంత్ర్య వేడుకలు

కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్‌తో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి

భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్రమంగా పెరుగుతున్నాయన్న ముఖ్యమంత్రి

**హైదరాబాద్, జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):**

హైదరాబాద్‌లో జరిగిన అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాజ్ కృష్ణ హెూటల్‌లో 249వ అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం, అమెరికా మధ్య దౌత్య సంబంధాలు 1947లో ప్రారంభమై నేటి వరకు రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, విద్య, సాంకేతిక రంగాల్లో మరింత దృఢంగా మారాయని అన్నారు. ఈ వేడుకలో భారత్-అమెరికా స్నేహ సంబంధాలను గుర్తు చేస్తూ,



రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

\- కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్



2లో

# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ వివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం




జాతీయ గీతం అయిందు.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష.. రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతు




న్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం‘ అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

## యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

(మొదటి పేజీ తరువాయి)

ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబడే చర్యనే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుషీల్ కుమార్కు ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని.. వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. అలాగే రోహిత్ వేముల కేసు పునర్విచారణకు కోర్టును ఆశ్రయించామని, త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని సంకల్పించినట్లు- అయన వ్యాఖ్యానించారు.

---

## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు


(మొదటి పేజీ తరువాయి)

కేబినెట్ ఆమోదం పొందిందని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీ-ఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్లు పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీ-ఎంసీల పేరుతో శాశ్వత ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీ-ఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే...సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు. సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీనీ కలిశారని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి హరీష్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని.. తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు. కృష్ణానదిని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు. 573 టీ-ఎంసీలు చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానమని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. 00 ఏళ్ల కింద కాకతీయులు, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్టలని రేవంత్‌రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందు కట్టిన ప్రాజెక్టలను కూడా ఆయన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే...బీఆర్ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. తుమ్మడిహెట్టి నుంచి బ్యారేజ్ మార్పుపై సీఎం రేవంత్‌రెడ్డి కేందప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు. కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో ప్రశ్నించండి. 160 టీ-ఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. రేవంత్ 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ అయినా కట్టించారా.?. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయనిది నీళ్లు ఎలా వచ్చాయి.. పంటలు ఎలా పండాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను వాడటం లేదు... 6శాతం నీళ్లను తక్కువగా వాడారని హరీష్‌రావు విమర్శించారు.

---

## బిసి రిజర్వేషన్లతో నీకేం సంబంధం

- నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు
- కవిత ప్రకటనలపై పిసిసి చీఫ్ ఎద్దేవా



**హైదరాబాద్, జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు. అయితే బీసీ రిజర్వేషన్లకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. మేం చేసిన దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటని, కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారుకవితకు రాజకీయంగా ఎక్కడా చోటు లేకపోవడంతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మేలు చేస్తే కవిత ఎందుకు రంగులు పులుముకుంటుందని ప్రశ్నించారు. కవితకు, భవితకు సంబంధం లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను వంచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించిన ఘనత కేసీఆర్ దని అన్నార. కేసీఆర్ కూతురైన కవిత పండుగ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీని నిలబెట్టు-కుందని చెప్పారు. బీసీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నట్టు- చెప్పారు.

## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన

- రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి




**హైదరాబాద్, జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):** బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఆర్డినెన్స్ తీసుకునిరావడాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లును షెడ్యూల్-9లో పెట్టాలి. దీనికోసం బీసీ బిడ్డ, కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలి. ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పినందున ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనిస్తాం. దీనిపై ముందుకెళ్లకపోతే రైల్ రోకో చేపడతాం అని కవిత అన్నారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి జాగృతి శ్రేణులతో ర్యాలీగా లోయర్ ట్యాంక్‌బండ్‌కు వెళ్లారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళుల ర్పించారు. స్థానిక ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని అన్నారు. అయితే మాకు కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయి. ఆర్డినెన్స్ ఇచ్చి వెంటనే రిజర్వేషన్లు అమలు చేయగలిగితే అధికారంలోకి వచ్చిన 18 నెలలు ఎందుకు ఆగారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని మేం భావిస్తున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బంది పడుతున్నారు. రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయి. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం చెప్పాలి. కేంద్రంలో అధికారంలో ఉన్నందున భాజపా అనుకుంటే ఒకే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వగలదు.. కానీ ఇవ్వడం లేదు. దోషమంతా కాంగ్రెస్‌పై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమోనని, అయితే దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

---

# పన్ను ఎగవేతలు అడ్డుకోవడానికి టెక్నాలజీ ఉపయోగించండి

### పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి

### అధికారులకు సిఎం చంద్రబాబు సూచన

**అమరావతి,జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):** జీఎస్టీ వసూళ్లలో దేశానికి ఏపీ రోల్‌మోడల్‌గా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమర్థమైన పన్ను వసూళ్ల ప్రక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని.. దాన్ని ప్రజల సంక్షేమం, అభివృద్ధికి వినియోగించాలన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కేంద్ర-రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. డేటా అనలిటిక్స్‌లాంటి సాంకేతికతను వినియోగించి పన్ను ఎగవేతలను అడ్డుకోవాలని అధికారులకు సూచించారు. జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర-రాష్ట్ర అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరగకుండా చూసుకోవా లన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో 3.4 శాతం వృద్ధి నమోదైందని అధికారులు ఆయనకు వివరించారు. త్వరలోనే విశాఖ, విజయవాడల్లో ఏర్పాటు- కానున్న జీఎస్టీ -ట్రైబ్యునళ్ల ద్వారా పన్ను వివాదాలు పరిష్కారమవుతాయని తెలిపారు. సెంట్రల్ జీఎస్టీ జోనల్ కార్యాలయం, క్వార్టర్ల నిర్మాణం కోసం అమరావతిలో 5 ఎకరాల భూమి కేటాయించాలని కేంద్ర అధికారులు సీఎంకు విన్నవించారు.

# తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

**హైదరాబాద్, జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇదివరకే కొంతమందికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేసింది.ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీని ద్వారా దాదాపు 11.30 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. గత ఆరు నెలల కాలంలో ప్రభుత్వం 41 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసింది. తాజాగా పంపిణీ చేయనున్న వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 94,72,422కు చేరుకుంటుంది. వీటి ద్వారా మొత్తం 3.14 కోట్ల మందికి ప్రయోజనం కలగనుంది.

# 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలి

### మోహన్ భగవత్ వ్యాఖ్యలు

### మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు

### భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్



**న్యూఢిల్లీ,11(పీసీడబ్ల్యూ న్యూస్):** రాజకీయ నేతలు ఎవరైనా సరే 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలంటూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశ మవుతున్నారు. దీనిపై కాంగ్రెస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించే మోహన్ భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శలు గుప్పించింది. మోహన్ భాగవత్ గత బుధవారంనాడు నాగపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. రిటైర్మెంట్‌పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అభిప్రాయాన్ని ప్రస్తావించారు. 75 ఏళ్ల శాలువా మన మీద కప్పారంటే.. మనం ఒక నిర్దిష్ట వయసుకు చేరుకున్నామని అర్థం. అప్పుడు మనం పక్కకు జరిగి.. వేరే వాళ్లు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని పింగ్లే వ్యాఖ్యలను భాగవత్ గుర్తుచేశారు. ఇది కాస్తా నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది సెప్టెంబరుతో ప్రధాని మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకుని వస్తున్న ప్రధాని మోదీకి ఎలాంటి స్వాగతం లభించిందో చూడండి..! ఈ ఏడాది సెప్టెంబరు 17 నాటికి మోదీకి 75 ఏళ్లు పూర్తవు తాయనే విషయాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ గుర్తుచేస్తున్నారు. కానీ, భాగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏళ్లు నిండుతాయనే విషయాన్ని మోదీ గుర్తు చేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ పోస్ట్ పెట్టారు. 'ఒక్క దెబ్బకు.. రెండు పిట్టలు' అంటూ ఎద్దేవా చేశారు. ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ నాగ్‌పుర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే మోదీ రి-టైర్మెంట్ గురించి చర్చ మొదలైంది. అప్పట్లో దీనిపై శివసేన (యూబీటీ-) ఎంపీ సంజయ్‌రౌత్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 10, 11 ఏళ్లలో మోదీ ఎన్నడూ ఈ కార్యాలయానికి రాలేదు.

# టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

- కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

**తిరుమల, జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):** టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు- పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# 12 మందికి నివేశన స్థలాలిస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం...

• నల్లగొండలో భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి





**తిమ్మాపూర్,జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో 12 మందికి నివేశనా స్థలాల ఇప్పిస్తూ ఆ స్థలాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శుక్రవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇంటి జాగా లేని వారికి కూడా ప్రభుత్వపరంగా నివేశన స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఇంటి స్థలం లేని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇందుకు నల్లగొండ ఉదంతమే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ గ్రామంలో 12 మందికి నివేశ స్థలాలను ఇచ్చేందుకు కృషి చేసిన తిమ్మాపూర్ తహసీల్దార్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ కార్యక్రమమైనా పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెడుతుందన్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ హామీలను అమలు చేస్తున్నదని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో అనేక పథకాలను అమలు చేసిందని, అలాగే 60వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని, త్వరలో మరిన్ని ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదని ఆయన వివరించారు. ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి అప్పులపాలు కావద్దని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాత్రమే వైద్యం చేయించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అవసరమైన నిరుపేదలకు నిమ్స్ లో మెరుగైన వైద్యం పొందే అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి విజయకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి,మామిడి అనిల్ కుమార్, మార్క నర్సయ్య, రొద్ద సాగర్, మొండయ్య, లింగారావు, మల్యాల సంపత్, బి.సంపత్, బుదారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్.కొండల్ రావు, చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, ముప్పిడి సంపత్ రెడ్డి,రాములు యాదవ్, రెడ్డిగాని రాజు, ఎల్క రాజు, గుంటి మల్లేశం, అలువాల కుమార్, పెంట వినోద్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం, కుటుంబ నియంత్రణపై అవగాహన సదస్సు



**హుజురాబాద్,జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వైద్యులు మధుకర్ ఆధ్వర్యంలో వైద్యారోగ్య శాఖ ఉద్యోగులు శుక్ర వారం రోజు అవగాహన యాత్రను నిర్వహించారు. జనాభా నియంత్రణ, కుటుంబ నియంత్రణ పద్ధతులపై ప్రజలకు ఈ సందర్భంగా వైద్యులు మధుకర్ మాట్లాడుతూ, ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలు జూలై 11 నుండి 25 వరకు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలలో భాగంగా, జూలై 14న హుజరాబాద్‌లోని ప్రాంతీయ ఆసుపత్రిలో మగవారికి కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సల శిబిరం ఏర్పాటు చేయబడుతుందని, ఆసక్తి ఉన్నవారందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.జనాభా దినోత్సవం సందర్భంగా యువతకు పిలుపునిస్తూ, వైద్యులు మధుకర్ వారు తమ లక్ష్యాలను చేరుకోవడానికి, కుటుంబాలను ఉన్నత స్థితికి చేర్చడానికి అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంచి భవిష్యత్తు ఉన్న ప్రపంచం వైపు సాగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా, సమాజంలో ఆడ, మగ వివక్షతను విడనాడాలని, ఆడపిల్లలను పుట్టిన వెంటనే చంపే పద్ధతులకు స్వస్తి పలకాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ ఉద్యోగులు విజయేందర్ రెడ్డి, ప్రజారోగ్య పర్యవేక్షకులు, పర్యవేక్షకులు, ఆశా కార్యకర్తలు, మరియుఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య






**హుజురాబాద్, జూలై 11, (పీసీడబ్ల్యూ న్యూస్ ) :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. స్థానిక విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ స్కూల్‌లో "పర్యావరణ పరిరక్షణ – మన బాధ్యత" అనే అంశంపై విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తమ పరిసరాలతో పాటు ఇంటి వద్ద కూడా పరిశుభ్రత పాటించాలని సూచించారు. తద్వారా అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. అలాగే, తడి, పొడి చెత్తను వేరుచేసి విధిగా తమ గ్రామాలు లేదా మున్సిపల్ పరిధిలోని చెత్త సేకరణ కార్మికులకు అప్పగించాలని తెలియజేశారు.పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ, పరిసరాలతో పాటు పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి తమ వంతుగా విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించడంతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించే విధంగా కృషి చేస్తున్నామని వివరించారు.గతంలో జరిగిన స్వచ్ఛ హుజురాబాద్ కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాల విద్యార్థులను మున్సిపల్ కమిషనర్ ఈ సందర్భంగా అభినందించి, సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ కే. సమ్మయ్యతో పాటు పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ సౌమ్య, మున్సిపల్ మేనేజర్ భూపతి రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్‌కే నారాయణచే ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డికి ఘన సన్మానం



**కురవి జూలై11(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ఆత్మ కమిటీ చైర్మన్ గా ఇటీవల నియామకమైన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డిని పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ గారు ఘన సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం లో ఇటీవల మరిపెడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి , ఎమ్మెల్యే కూణంనేని సాంబశివరావులు శాలువా కప్పి, బొకే ఇచ్చి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పదవి అలంకార ప్రాయంగా కాకుండా, రైతులకు ఆధునిక సాంకేతికత పై అవగాహన కల్పించి, వ్యవసాయ రంగంలో సాంకేతిక ను ఉపయోగించే విధంగా మీ కమిటీ క్రియాశీలకంగా పని చేయాలని కోరారు. ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారుకార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ,రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి విజయ సారథి, జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ సారధి రెడ్డి పాల్గొన్నారు.

# బిజెపి నాయకురాలు తోట సునీత అనిల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణీ...







**కరీంనగర్,జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలు కరీంనగర్ ఈస్ట్ జోన్ బిజెపి నాయకురాలు తోట సునీత అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో బండి సంజయ్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మారుతి నగర్ మున్సిపల్ కార్మికులకు నూతన బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోట సునీత అనిల్ మాట్లాడుతూ బిజెపి పార్టీ సిద్ధాంతాన్ని నమ్ముకొని రాజకీయ క్రమశిక్షణతో, ప్రజా ఆశీస్సులు, పైకి వచ్చిన దిగ్విజయనేత బండి సంజయ్ కుమార్ అని ఆమె కొనియాడారు. కార్పొరేటర్ నుండి కేంద్రమంత్రి వరకు బండి సంజయ్ కుమార్ ఎదిగిన తీరు, రాజకీయ ప్రస్థానం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చిందం శ్రీలత, క్రాంతి, ప్రసాద్, వంశీ, అన్వేష్, సన్నీ, బంటి తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల మరణించిన వ్యక్తుల కుటుంబాల పరామర్శ...







**బెజ్జంకి,జులై11(పీసీడబ్ల్యూ న్యూస్):** బెజ్జంకి మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం పరామర్శించారు. వడ్లూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆర్టీఐ విభాగం అధ్యక్షుడు రాసూరి మల్లికార్జున్ తండ్రి రాసూరి సాయిలు అనారోగ్యంతో మరణించగా, ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. అలాగే లక్ష్మీపూర్ గ్రామంలో చిలువేరు వరవ్వ, బెజ్జంకిలో కోడూరు భానుప్రకాశ్, గూడెంలో గూడెల్లి శ్రీనివాస్, రేగులపల్లి గ్రామంలో జంగిలి ఎల్లవ్వ మరణించగా, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు నివాళులర్పించడమే కాకుండా మరణాలకు గల కారణాలను అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ పరామర్శలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ జెల్ల ప్రభాకర్, పార్టీ నాయకులు బైర సంతోష్, గూడెల్లి శ్రీకాంత్, జె.తిరుపతి, రావుల నర్సయ్య, పులి సంతోష్. లింగం, చిలువేరు రాజిరెడ్డి, సాదిక్ తదితరులు ఉన్నారు.

# మాంటిస్సోరిలో ఘనంగా గోరింటాకు పండగ



**హుజురాబాద్,జులై11(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆషాడ మాసం పురస్కరించుకొని పట్టణంలోని కాకతీయ కాలనీలో గల మాంటిస్సోరి పాఠశాలలో గోరింటాకు పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని బాలికలు గోరింటాకును వారి చేతులకు అందంగా అలంకరించుకున్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు గీతాషాజు మాట్లాడుతూ స్త్రీలకు అత్యంత ఇష్టమైన గోరింటాకు పండగ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు .ఈ గోరింటాకులో ఆరోగ్యానికి కావలసిన ఔషధ లక్షణాలు ఉన్నాయని పిల్లలకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జి.హెచ్.ఎం.సి. ఆఫీసుల్లోకి బోగస్ రిపోర్టర్లకు నో ఎంట్రీ: మేయర్

**హైదరాబాద్,జూలై11(పి.సి.డబ్ల్యూ న్యూస్):** జి.హెచ్.ఎం.సి. కార్యాలయాల్లోకి మీడియా ప్రవేశంపై స్టాండింగ్ కమిటీ తీర్మానం మీద వస్తున్న వార్తలపై మేయర్ విజయలక్ష్మి స్పష్టతనిచ్చారు. మీడియా స్వేచ్ఛను అడ్డుకోవడం తమ ఉద్దేశ్యం కాదని, కేవలం బోగస్ విలేకరుల బెడద తగ్గించడమే లక్ష్యమన్నారు. కొందరు నకిలీ రిపోర్టర్లు అధికారులు, బిల్డర్లు, ప్రజలను బ్లాక్మెయిల్ చేసి డబ్బులు దండుకుంటున్నారని, వీరిపై చర్యలు తీసుకోవాలని స్టాండింగ్ కమిటీ సభ్యులు కోరారని మేయర్ వివరించారు.

# హన్మకొండ కలెక్టర్‌ను కలిసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ..



**హుజురాబాద్/కమలాపూర్జూలై11(పి.సి.డబ్ల్యూ న్యూస్):** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ (RTI Sadhana Committee) హన్మకొండ జిల్లా నూతన కార్యవర్గం జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ షేబారిష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మీసాల విజయ్ ప్రజల సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించా రు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ లక్ష్యాలను, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా తమ కమిటీ ఎలా పనిచేస్తుందో కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు మీసాల విజయ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లం విజయ్, హన్మకొండ జిల్లా సెక్రటరీ కొంగంటి రాజ్‌కుమార్, హన్మకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను సదానందం, కమలాపూర్ మండలం అధ్యక్షులు కోవరాజు సాగర్, పెనుకుల మోహన్, నరేష్, మహమ్మద్ గౌస్ ఖాన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వేల్పుల రత్నంకు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రదానం

• హుజురాబాద్ మున్సిపాలిటీ ఘన సన్మానం బాహు బలం



**హుజూరాబాద్జులై 11(పిసిడబ్ల్యూ న్యూస్):** సామాజిక ఉద్యమ నేత, గెజిటెడ్ రిటైర్డ్ హెడ్‌మాస్టర్ వేల్పుల రత్నంకు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు లభించింది. రత్నం సమాజానికి చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, సిబ్బంది అతన్ని ఘనంగా సన్మానించారు.మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, మరియు ఇల్లందుల రజిత తిప్పరపు రాజయ్య, శంకర్ లతో పాటు ఇతర మున్సిపల్ సిబ్బంది కలిసి వేల్పుల రత్నంను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో రత్నం సేవలను కొనియాడారు. విద్యారంగంలో హెడ్‌మాస్టర్‌గా అతను చేసిన కృషి, సామాజిక ఉద్యమాలలో అతను నిస్వార్థ సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు

PCW తెలుగు దినపత్రిక



## నరేంద్ర విద్యాలయంలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు

● పోతురాజులు వేశాదారణలో అలరించిన చిన్నారులు.





**గంగాధర జులై 11(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంగంగాధర మండలం లక్ష్మి దేవిపల్లి గ్రామం నరేంద్ర విద్యాలయంలో విద్యార్థులు శుక్రవారం బోనాల పండుగ ఘనంగా జరుపుకున్నారు. గ్రామదేవత పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు. పోతారాజుల వేశాధారణ లో నృత్యం చేశారు. బోనాల విశిష్ట తను పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా బోనాల పాటలతో నృత్యం చేశారు. విద్యార్థులు నృత్యాలు ఆకట్టుకున్నాయి.పాఠశాల కరస్పాండంట్ జి. గోపాల్ రెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగాధరలో ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు





**గంగాధర, జూలై 11(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని, గంగాధర మండలంలోని వివిధ గ్రామాల్లో ఈరోజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం కొండన్నపల్లి గ్రామంలోని సహస్ర లింగేశ్వర ఆలయంలో గంగాధర మండల శాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించడం, అనంతరం మధురనగర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.తర్వాత మధురనగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు, విద్యార్థినులకు నోట్‌బుక్స్, నోట్‌పాడ్స్ పంపిణీ చేశారు. నాగిరెడ్డిపూర గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. అలాగే, ఉప్పుర మల్యాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనూ విద్యార్థులకు నోట్‌బుక్స్, నోట్‌పాడ్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద రామానుజన్ (జిల్లా కోశాధికారి), అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు అశోక్, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి, సదాల భాస్కర్, కిసాన్ మోర్చా నాయకులు తూమ్ నారాయణ, ఇనుకొండ నరసింహారెడ్డి, సుద్దాల రవీందర్ రెడ్డి, పెంచాల రాములు, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్,బీజేపీ నాయకులు శ్రీపతి రాజేంద్రప్రసాద్, గుండెల్లి మల్లేశం, ఆకుల మనోహర్ ,మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి,ఉప సర్పంచులు శ్రీనివాస్, మోతే నరసింహారెడ్డి, ఆల్ల విజయేందర్ రెడ్డి,తాళ్ల రాజశేఖర్, వోడ్నాల రాజు, సర్వ శ్రీనివాస్, బైరి ప్రభాకర్ రెడ్డి, దయ్యాల ప్రణయ్ హర్షరాజు, పెరిక మహేష్, తూమ్ కరుణాకర్, రావుల సత్యనారాయణ,పృద్వి గౌడ్,రాజుల పరుశురాం, దొంతి సారపు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డికి హుజురాబాద్ లో ఘనంగా జన్మదిన వేడుకలు





**హుజూరాబాద్,జూలై 11(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం హుజురాబా ద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో, ప్రసన్న రెడ్డి కేక్ కట్ చేసి పంచిపెట్టారు.పలువురు నాయకులు మాట్లాడుతూ, జిల్లా మహిళా అధ్యక్షురాలిగా కర్ర సత్య ప్రసన్న రెడ్డి పార్టీకి, ప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. ముఖ్యంగా, మహిళా సాధికారత కోసం ఆమె చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. హుజురాబాద్ పట్టణ మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత మాట్లాడుతూ, "ప్రసన్న రెడ్డి ఆదర్శవంతమైన నాయకురాలు. ఆమె నాయకత్వంలో జిల్లాలో మహిళా కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుంది," అని విశ్వాసం వ్యక్తం చేశారు. మండల మహిళా అధ్యక్షురాలు కూడా ఆమెకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొల్లూరు కిరణ్, పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట ప్రసాద్ సహా పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. వీరితో పాటు బ్లాక్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల, జిల్లా ఉపాధ్యక్షురాళ్ళు లావణ్య, సొల్లు సునీత, మల్లీశ్వరి, అలాగే మిడిదొడ్డి రాజు, ఎర్ర రవీందర్, కోడెం నర్సింగ్, కిరణ్ రెడ్డి, రామకృష్ణ, రియాజ్, రాధ, కల్పన వంటి అనేక మంది కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం: చెల్పూర్ పీహెచ్‌సీలో ర్యాలీ..





**హుజూరాబాద్ జూలై 11(పిసిడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్‌లో, చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుకర్, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (HEO) హెచ్.ఎస్. తో పాటు ఆశ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డాక్టర్ మధుకర్ మాట్లాడుతూ, చిన్న కుటుంబం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. "చిన్న కుటుంబం చింత లేని కుటుంబం", "ముగ్గురు వద్దు, ఇద్దరే ముద్దు" వంటి నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పిం చారు. **జూలై 14న ఉచిత ఎన్ఎస్‌వీ శిబిరం..** వచ్చే ఆదివారం, జూలై 14న ఉచిత ఎన్ఎస్‌వీ (నో-స్కాల్పెల్ వాసెక్టమీ) శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ మధుకర్ తెలిపారు. కుటుంబ నియంత్రణ పద్ధతుల్లో ఎన్ఎస్‌వీ సురక్షితమైనదని, పురుషులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలకు తెలియ జేయడానికి పేపర్ స్టేట్‌మెంట్ కూడా విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. **హుజూరాబాద్ ప్రభుత్వ హాస్టళ్లలో ఏసీఎం ఇండోర్ స్ప్రే.** హుజురాబాద్ లోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లలో శుక్రవారం ఏసీఎం ఇండోర్ స్ప్రే చేయించారు. దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రతలో భాగంగా ఈ కార్యక్ర మం చేపట్టారు. డాక్టర్ జరీనా మేడం, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొని పర్యవేక్షించారు. హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ స్ప్రేయింగ్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

## హుజురాబాద్‌లో ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**హుజూరాబాద్,జూలై 11(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను శుక్రవారం హుజురాబా ద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కరీంనగర్ ముద్దుబిడ్డ అయిన బండి సంజయ్ కుమార్ కార్యకర్త స్థాయి నుంచి కేంద్ర మంత్రిగా ఎదగడం గొప్ప విషయమని కొనియాడారు. భారతీయ జనతా పార్టీని గ్రామ గ్రామాన విస్తరింపజేయడంలో ఆయన కృషి ఎనలేనిదని, కార్యకర్తల కు భరోసా కల్పించడంలోనూ ఆయన ముందుంటారని పేర్కొన్నారు. కేంద్రమంత్రిగా, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మంచి పేరు సంపాదించుకు న్నారని ప్రశంసించారు.బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు 20 వేల సైకిళ్లను పంపిణీ చేయడం ఆయన గొప్ప మనస్తత్వానికి నిదర్శనమని నాయకులు తెలిపారు. బండి సంజయ్ కుమార్ స్ఫూర్తితో ప్రతి కార్యకర్త పని చేస్తే రానున్న కాలంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజుతో పాటు జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, సీనియర్ నాయకులు నల్ల సుమన్, అంకతి వాసు, నరాల రాజశేఖర్, తిప్ప బత్తిని రాజు, పుల్లూరి శ్రీకాంత్ యాళ్ల సంజీవరెడ్డి, పోతుల సంజీవ్, ములుగురి నాగరాజు, శక్తి కేంద్ర ఇంచార్జ్ కొలిపాక వెంకటేష్, దోరి ఐలయ్య, బూత్ అధ్యక్షులు తాళ్లపల్లి దేవేంద్ర, సరిత, క్యాస వెంకటేష్, డి అశోక్, గుడిపాటి కొండల్ రెడ్డి, మునిగంటి నాగరాజు, రాపాక రాజు, గంధం సంతోష్, పర్థం రాము, విజయ్, సునీల్, పర్థం అనిల్, భూతం సాయిరాం, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి పాలకవర్గం లక్ష్యం కావాలి...

● పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి...







**తిమ్మాపూర్,జూలై 11(పీసీడబ్ల్యూ న్యూస్):** లక్ష్మీనర్సింహస్వామి ఆలయ అభివృద్ధి నూతన పాలకవర్గం లక్ష్యం కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని శ్రీ సీతారామ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కొత్త పాలకవర్గం ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జాతర, పండుగల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు.అంతేకా కుండా సంపూర్తి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఆలయాల అభివృద్ధి, సౌకర్యాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హామీ ఇచ్చారు.అంతకు ముందు ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ చైర్మన్ బండారిపెల్లి లక్ష్మణ్, పాలకవర్గ సభ్యులు గాజుల అంజయ్య, బూత్కూరి శ్రీనివాస్, కవ్వంపల్లి మహేశ్, జినుక శ్రీనివాస్, గోలి లక్ష్మి, కందుకూరి లక్ష్మిరాజం ప్రమాణ చేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి నాగుల అనిల్ కుమార్ వీరిచేత ప్రమాణం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే, చైర్మన్ సహా నూతన పాలకవర్గ సభ్యులకు శాలువాలతో సత్కరించారు.తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, కొండల్ రావు, మాచర్ల అంజయ్య, చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, ముప్పిడి సంపత్ రెడ్డి, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కురవి ఉన్నత పాఠశాలలో యోగా రూమ్‌ను ఏర్పాటు చేసిన ఫిజికల్ డైరెక్టర్ రాగం వీరభద్రం

**కురవి జూలై11(పి.సి.డబ్ల్యూ న్యూస్):** శుక్రవారం రోజున కురవి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న రాగం వీరభద్రం ఫిజికల్ డైరెక్టర్ దాదాపుగా 5000 రూపాయలు వెచ్చించి తన సొంత ఖర్చులతో యోగా క్రీడా రూమ్ కు కావలసిన కార్పెట్లు ఆటలకు సంబంధించిన చిత్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అతనిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ వహీద్ ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు...



**కరీంనగర్,జూలై 11(పీసీడబ్ల్యూ న్యూస్):** బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరీంనగర్లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల ఈద్గా వద్ద కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ మాట్లాడుతూ కార్పొరేటర్ నుండి కేంద్రమంత్రి స్థాయి వరకు బండి సంజయ్ కుమార్ అంచెలంచలుగా ఎదిగారని, ఆయన రాణించిన విధానం ప్రతి ఒక్కరికి మార్గ నిర్దేశనం లాంటి దన్నారు.క్రమశిక్షణ, పట్టుదలతో కరీంనగర్లో పార్టీ బలోపేతం కోసం బండి సంజయ్ కుమార్ అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజల ఆశీస్సులతో రెండు పర్యాయాలు ఎంపీగా గెలుపొంది, నేడు కేంద్రమంత్రి హోదాలో బండి సంజయ్ పార్లమెంటు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి సమీపర్వేజ్, బషీరోద్దీన్, తాజ్, బల్వీర్ సింగ్, సాబీర్, సయ్యద్ చిస్తీ, సమీ ఉల్లా అహ్మద్, సోనూ, ఫసి, ఆమీర్ , మహిళా మోర్చా నాయకురాలు ఫిర్దోస్ తదితరులు పాల్గొన్నారు.



# పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ: మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...






**మానకొండూర్,జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):** పచ్చదనంతోనే పర్యావరణాన్ని పరిరక్షించడం సాధ్యపడుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని ట్యాంక్ బండ్(చెరువు గట్టు), మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తనాజీ వాకడేతో కలిసి ఆయన మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రోజురోజుకు కాలుష్యం పెరిగిపోతున్నదని, దీని ప్రభావం ప్రజల ఆరోగ్యంపై పడకుండా విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. పచ్చదనాన్ని పెంచడం ద్వారానే కాలుష్యాన్ని నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.ప్రకృతి రక్షణతోనే మానవాళికి మనుగడ అని, వీటి పరిరక్షణ ప్రజల జీవన విధానం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్, అటవీశాఖ రేంజర్ బుర్ర లత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి,ఎంపీవో శ్రీధర్, ఉప తహసీల్దార్ టి.సమ్మయ్య, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ప్రీతి,మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి నరేశ్, బండి మల్లేశం,రేమిడి తిరుపతి, కోంర్డ సురేష్, ఎండీ ఇర్ఫాన్, మడుపు ప్రేమ్ కుమార్, చెలిగంటి సంపత్, కనకం కుమార్, సాయిరి దేవయ్య, కానిగంటి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో కౌశిక్ రెడ్డి జాప్యం: ప్రణవ్ ఆరోపణ





**హుజురాబాద్,జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గంలో సీఎంఆర్ ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి), కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జాప్యం చేస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ తీవ్ర ఆరోపణలు చేశారు. పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం కేసీఆర్ శిష్యరికమేనా అని ఆయన ప్రశ్నిం చారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రణవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని అభివృద్ధిని చేసి చూపించిందని అన్నారు. హుజురా బాద్ నియోజకవర్గంలో సుమారు 150 సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించనున్నామని, ఇప్పటికే హుజురాబాద్ మండలంలో రూ. 16 లక్షలకు పైగా విలువైన 39 చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కేబినెట్‌లో ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. **కౌశిక్ రెడ్డి తీరుపై విమర్శలు:** కౌశిక్ రెడ్డి నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కమలాపూర్ మండలంలో గడువు ముగిసిన కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తూ లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్నారని ప్రణవ్ ఆరోపించారు. ఏడు నెలల క్రితం ప్రభుత్వం అందించిన చెక్కులను ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. చెక్కుల విషయంలో ఇతర నియోజకవర్గాల్లో లేని సమస్య కౌశిక్ రెడ్డికి ఎందుకు వస్తుందని నిలదీశారు. అంతలా ఇబ్బంది ఉంటే కాంగ్రెస్ నాయకులే పంపిణీ చేస్తారని అన్నారు. సోషల్ మీడియాలో రీల్స్ చేయడంపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలపై కౌశిక్ రెడ్డికి లేదని ప్రణవ్ విమర్శించారు. **ఇందిరమ్మ ఇళ్లు, అభివృద్ధి హామీలు:** హుజురాబాద్ నియోజకవర్గంలో ఇప్పటికే 3500 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేశామని, దఫాలవారీగా అందరికీ ఇళ్లు కేటాయిస్తామని ప్రణవ్ హామీ ఇచ్చారు. సాంకేతిక కారణాల వల్ల ఆగిన ఇళ్లను కూడా అందజేస్తామ ని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు నిధులు కేటాయించి త్వరలో లబ్ధిదారులకు అందిస్తామ ని తెలిపారు. పదేళ్లలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వని బీఆర్ఎస్, ఇప్పుడు ధర్నాలు చేయడం ప్రజలు నవ్వు కునే విషయమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గంలో సుమారు 3500 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. **కౌశిక్ రెడ్డి నేర చరిత్రపై ప్రణవ్ వ్యాఖ్యలు:** కౌశిక్ రెడ్డిపై కావాలనే కేసులు పెట్టలేదని, ఆయన చేసిన దౌర్జన్యాలు, నడవడిక సరిగా లేకపోవడం వల్లనే కేసులు నమోదయ్యాయని ప్రణవ్ అన్నారు. "నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ అవుతానని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకుంటున్నారు. ఏకే 47 గన్ అయి ప్రజలను చంపుతారా?" అని ప్రణవ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటి నుంచి బీఆర్ఎస్ వరకు కౌశిక్ రెడ్డి ఆగడాలపై ఎన్నో కేసులు నమోదయ్యాయని, కౌశిక్ రెడ్డి చరిత్ర మొత్తం కేసులమయమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ఎమ్మెల్యే తన పద్ధతి మార్చుకోకుంటే గ్రామాల్లో తిరగనివ్వమని హెచ్చరించారు.త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ శ్రేణులకు ప్రణవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. **ఇల్లంతకుంటలో చెక్కుల పంపిణీ:** ఇల్లంతకుంట మండల కేంద్రంలో 17 మంది లబ్ధిదారులకు రూ. 7 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను వొడితల ప్రణవ్ అందజేశారు. కాంగ్రెస్ పార్టీ పేదల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తుందని, అర్హులైన అందరికీ ఆదర్శమైన ప్రజాపాలన అందిస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మరింత వేగంగా చేపట్టాలి



## • సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి • అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో



**మహబూబాబాద్ మరిపెడ జూలై 11(పి.సి.డబ్ల్యూ న్యూస్):** శుక్రవారం రోజున అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లాలో విస్తృతంగా పర్యటించారు,మరిపెడ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణంలోని 9వార్డు లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, హెల్త్ సబ్ సెంటర్స్ లలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల మార్పుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను అప్రమత్తం చేయాలని అవసరం ఉన్నచోట వైద్య పరీక్షల క్యాంపు నిర్వహించాలని, ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించాలని సూచించారు, గ్రామపంచాయతీలు మున్సిపల్ పరిధిలో అన్ని గ్రామాలలో పరిశుభ్రత వారోత్సవాలు నిర్వహిస్తూ షెడ్యూలు ప్రకారం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు, అన్ని వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, ముందస్తుగా తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు, మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ ల వివరాలను పరిశీలించారు, మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. సాధారణ ప్రసవలను ప్రోత్సహించాలని, మాత శిశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతుందని ప్రభుత్వ సూచించిన దశలవారీగా నిర్మాణం పూర్తి అయిన ఇండ్ల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి బిల్లులు త్వరగా పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు, మరిపెడ పట్టణంలోని తొమ్మిదవ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇంటిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు, మరింత వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, హౌసింగ్ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**యాదాద్రి జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గానికి చెందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.

## మాజీ మంత్రి మోత్కుపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ సభ్యులు పూర్ణ చందర్ రాజు



**యాదాద్రి జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహు లు జన్మదినోత్సవం యాదగిరిగుట్టలో ఆత్మకూరు (ఎం)మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు , రైతు నాయకులు మామిడి అంజిరెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

## మాజీ మంత్రి మోత్కుపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిజెయు అధ్యక్షులు షానూర్ బాబా



**యాదాద్రి జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):** మాజీ మంత్రివర్యులు, ప్రజానేత,మోత్కుపల్లి నర్సింహులు జన్మదిన వేడుకలు సన్నిధి హెూటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా పాల్గొని మోత్కుపల్లి నరసింహులుకు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖఃసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు భాను, బురాన్, నర్సింహా, నబి,పాల్గొన్నారు.

## ఏఐసీసీ ఇంచార్జ్ సంపత్ కుమార్‌ని కలిసిన మండల కాంగ్రెసు నాయకులు



**యాదాద్రి జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):** ఏ ఐ సీ సీ ఇంచార్జ్ మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సంపత్ కుమార్ ని శుక్రవారం రోజున మార్యాద పూర్వకంగా కలిసిన యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కలిసిన మండల కాంగ్రెసు పార్టీ నాయకులు.

## మోత్కూర్ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కొంపెల్లి సతీష్



**యాదాద్రి జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం శుక్రవారం రోజున మోత్కూర్ పోలీసు స్టేషన్ కి నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కొంపెల్లి సతీష్.

# టీటీడీలో అన్యమతస్తులకు ఉద్యోగాలెలా ఇస్తారు?

- ప్రభుత్వాలు, పాలకులు మారినా వాళ్లను ఇంకా కొనసాగించడమేంటి?
- టీటీడీలో వెయ్యి మంది అన్యమతస్తులు ఉద్యోగాలు చేస్తుంటే ఏం చేస్తున్నారు?
- మసీదు, చర్చిలల్లో హిందువులకు ఉద్యోగాలిస్తారా?
- తక్షణమే వాళ్లను తొలగించాలి
- ధూపదీప నైవేద్యాలకు నోచుకుని ఆలయాలను, పురాతన దేవాలయాలను టీటీడీ ఆదుకోవాలి
- కరీంనగర్ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించాలి
- ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్
- కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బండి సంజయ్
- బండికి బర్త్ డే శుభాకాంక్షలు తెలిపిన ఉపరాష్ట్రపతి, అమిత్ షా, సీఎంసహా పలువురు ప్రముఖులు







**కరీంనగర్ టౌన్ జూలై 11(పిసి డబ్ల్యూ న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానంలో వెయ్యి మందికిపైగా అన్యమతస్తులకు ఏ విధంగా ఉద్యోగాలిచ్చారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మసీదులు, చర్చిల్లో బొట్టుపెట్టుకునే హిందువులకు ఉద్యోగాలిస్తారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ అనవాయితీని ఎందుకు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే వాళ్లను ఉద్యోగాలనుండి తొలగించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ లో భూమిపూజ చేసిన శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని వెంటనే నిర్మించాలని కోరారు. ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. పుట్టిన రోజు సందర్భంగా ఈరోజు కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వచ్చిన బండి సంజయ్ కుమార్ శ్రీవారిని దర్శించుకున్నారు. బండి సంజయ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఉపరాష్ట్రపతి జగదీశ్ ధన్కడ్, హెూంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపారు. అమిత్ షా కొద్దిసేపటి క్రితం బండి సంజయ్ కు ఫోన్ చేసి బర్త్ డే విషేశ్ తెలిపారు. మరోవైపు శ్రీవారిని దర్శించుకున్న అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే.... ఈరోజు జన్మదినం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలి. ప్రశాంత వాతావరణంలో జీవించాలి. ఈ దేశం కోసం, సనాతన ధర్మ రక్షణ కోసం కలిసికట్టుగా ఉంటూ చేదోడు వాదోడుగా ఉండాలి. శక్తివంతమైన భారత్ నిర్మాణం కోసం, దేశాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం అహర్నిశలు పనిచేస్తున్న ప్రధాని మోదీకి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించేలా శక్తి సామర్థ్యాలు కల్పించాలని స్వామి వారిని వేడుకున్నా.తెలుగు రాష్ట్రాల్లో కనీసం ధూపదీప నైవేద్యాలకు నోచుకోని దేవాలయాలను, అభివృద్ధికి నోచుకోని పురాతన దేవాలయాలను గుర్తించి టీటీడీ నిధులను కేటాయించి యుద్ద ప్రాతిపదికన ప్రణాళిక రూపొందించి అభివృద్ధి చేయాలని కోరుతున్నా. కరీంనగర్ లో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. వెంటనే నిర్మించాలి. ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి.హిందువుల ఆస్తి తిరుమల. విదేశీయులు, అన్యమతస్తులు స్వామివారిని దర్శించుకోవాలంటే డిక్లరేషన్ తప్పనిసరి. దురదృష్టమేమిటంటే టీటీడీలో వెయ్యి మందికిపైగా ఇతర మతస్తులు ఉద్యోగాలు చేస్తున్నారు. వారికి హిందు మతంపై, దేవుడిపై నమ్మకం లేదు. అట్లాంటోళ్లకు ఉద్యోగాలివ్వమేంటి? వాళ్లను కొనసాగించడమేంటి? ఇట్లాంటి పద్దతి మంచిది కాదు. ఇతర మతస్తులు టీటీడీలో పనిచేస్తున్నందున ఆచార వ్యవహారాల్లో తేడా వస్తోంది. స్వామివారిపై నమ్మకంలేని వ్యక్తులకు జీతాలిచ్చి ఎందుకు పోషిస్తున్నారు. హిందువులంతా దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఎప్పుడో వాళ్లను నియమించారని చెప్పి తప్పించుకోవడం సరికాదు. తక్షణమే వాళ్లను తొలగించాలి. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న వాళ్లను కొనసాగించడం కరెక్ట్ కాదు. ఓటు బ్యాంకు రాజకీయాలు సరికాదు. ఇది హిందువుల ఆస్తి. నేనడుగుతున్నా... మసీదులు, చర్చిల్లో బొట్టుపెట్టుకుని హిందువులు వెళితే ఉద్యోగాలిస్తారా? ఇవ్వరు కదా? అట్లాంటప్పుడు టీటీడీలో అన్యమతస్తులకు ఉద్యోగాలెలా ఇస్తారు? ప్రభుత్వాలు, పాలకులు మారినా ఇంకా ఈ ఆనవాయితీని కొనసాగించడం మంచి పద్దతి కాదు. తక్షణమే వాళ్లను తొలగించాలని కోరుతునన్నారు.

# అంబరాన్నంటిన కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుక సంబరాలు...

- జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగిన బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు
- భారీ ఎత్తున బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్, స్వీట్ల పంపిణీ, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అల్పాహారం, అన్నదానం తో పాటు పలు సేవా కార్యక్రమాలు, -క్షేత్రస్థాయిలో దిగ్విజయనేత బండి సంజయ్...
- కార్పొరేటర్ నుండి ఎంపీ , కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన బండి సంజయ్ తీరు కార్యకర్తలకు ఆదర్శం, స్ఫూర్తిదాయకం
- నేడు బిజెపి కీలక నేతల్లో బండి సంజయ్ ఒకరు...
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడికృష్ణారెడ్డి...







**కరీంనగర్,జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుక సంబరాలు అంబరాన్నంటాయి. శుక్రవారం రోజున బండి సంజయ్ కుమార్ పుట్టిన రోజును పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అన్న దాన కార్యక్రమాలు, అల్పాహారం, కేక్ కటింగ్, స్వీట్లు, మొక్కల పంపిణీ ల తో పాటు పలు సేవా కార్యక్రమాలను భారీ ఎత్తున చేపట్టారు. బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో బండి సంజయ్ జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు, పూల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ క్షేత్రస్థాయిలో దిగ్విజయనేత అని కొనియాడారు. కార్పొరేటర్ నుండి ఎంపీ, కేంద్రమంత్రి స్థాయికి బండి సంజయ్ ఎదిగిన తీరు కార్యకర్తలకు ఆదర్శం, స్ఫూర్తి దాయకమన్నారు. సరస్వతీ శిశు మందిరం లో విద్యనభ్యసించి న బండి సంజయ్ కుమార్ ఆర్ఎస్ఎస్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారని అన్నారు. ఆర్ఎస్ఎస్ లో ఘటన్ నాయక్ గా, ముఖ్య శిక్షక్ గా ప్రాథమిక విద్యా స్థాయిలోనే బండి సంజయ్ పని చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో, బిజెపి కరీంనగర్ పట్టణ ఉపాధ్యక్షుడిగా, అధ్యక్షులుగా, జిల్లా, రాష్ట్ర కార్యవర్గాల్లో వివిధ హెూదాల్లో బిజెపిలో ఆయన బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ కేరళ, తమిళనాడు రాష్ట్రాల ఇన్చార్జిగా ను ఆయన పని చేశారని, ఎల్కే అద్వానీ చేపట్టిన రథయాత్రలోనూ బండి సంజయ్ కుమార్ భాగం పంచుకున్నారని, 35 రోజులపాటు దేశవ్యాప్తంగా జరిగిన ప్రచారంలో పాల్గొన్నారని తెలిపారు. 1994 - 2003 మధ్యకాలంలో బండి సంజయ్ కుమార్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గా పని చేశారన్నారు. 2005లో కరీంనగర్ 48వ డివిజన్ నుండి కార్పొరేటర్ గా బండి సంజయ్ విజయం సాధించారని, వరుసగా మూడుసార్లు ఆయన కార్పొరేటర్ గా గెలుపొందారన్నారు. 2019 లో కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా ఎన్నికయ్యారని తెలిపారు. అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ కుమార్ పార్టీని బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన సారాధ్యంలో బిజెపి రాష్ట్రంలో పుంజుకుందన్నారు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో తెలంగాణ వ్యాప్తంగా బండి సంజయ్ కుమార్ చేపట్టిన పాదయాత్రతో బిజెపి గ్రామ గ్రామానికి చేరిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై, వారి కష్ట సుఖాలు తెలుసుకుంటూ, అధికార పార్టీపై తీవ్రస్థాయిలో బండి సంజయ్ కుమార్ విరుచుకపడ్డారని తెలిపారు. బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికలు జిహెచ్ఎంసి ఎన్నికలు చరిత్ర సృష్టించాయన్నారు. బండి సంజయ్ దిశా నిర్దేశంలో రాష్ట్రంలో బిజెపి గ్రాఫ్ పెరిగిందన్నారు. అనంతరం బండి సంజయ్ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారని తెలిపారు. కరీంనగర్ చరిత్రలోనే భారీ మెజారిటీతో రెండోసారి బండి సంజయ్ పార్లమెంట్ సభ్యునిగా గెలుపొంది, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుతం దేశ, రాష్ట్ర బిజెపి కీలక నేతల్లో బండి సంజయ్ ఒకరని చెప్పారు. ప్రధానంగా కరీంనగర్ పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధి కోసం బండి సంజయ్ కుమార్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, రెండు టర్ములలో పార్లమెంటు పరిధిలో దాదాపు 20,000 కోట్ల అభివృద్ధి పనులు చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. లోగడ బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా అనేక కార్యక్రమాలు చేపట్టారని, ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సదుపాయాల కల్పన కోసం కృషి చేశారని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా 20 వేల సైకిల్లు విద్యార్థిని విద్యార్థులకు అందించడం గొప్ప విషయమన్నారు. హుజురాబాద్ బిజెపి నేత నల్ల సుమన్ ఆధ్వర్యంలో 200 మందికి భోజనాన్ని అందించారు. **బిజెపి ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో బండి సంజయ్ జన్మదిన వేడుకలు..**కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా నాయకులు గుగులోతు తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఘనంగా నిర్వహించారు.గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలతో మహిళల ఆటపాటలు చేపట్టి, కేక్ కటింగ్ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. **ఏడవ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ ఆధ్వర్యంలో...**కరీంనగర్ పట్టణం 7 వ డివిజన్ బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి డివిజన్లోని పోలింగ్ బూత్ లలో మొక్కలను నాటారు. అలాగే హౌసింగ్ బోర్డ్ లోని వీరబ్రహ్మేంద్ర వృద్ధుల అనాధాశ్రమంలో పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేసి, అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రముఖులు,పార్టీ నాయకులు , కార్యకర్తలు రంగనాయకుల శ్రీనివాస్, ఉస్కో మల్ల సంజీవ్, బాసబత్ర మహేష్, సాయి, సాయికిరణ్, సతీష్, విజయ్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. **మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో...** బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరీంనగర్లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల ఈద్గా వద్ద కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి సమీపర్వేజ్, బషీరోద్దీన్, తాజ్, బల్వీర్ సింగ్, సాబీర్, సయ్యద్ చిస్తీ, సమీ ఉల్లా అహ్మద్, సోనూ, ఫసి, ఆమీర్, మహిళా మోర్చా నాయకురాలు ఫిర్దోస్ తదితరులు పాల్గొన్నారు. **బిజెపి నాయకురాలుతోట సునీత అనిల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణీ....**కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలు కరీంనగర్ ఈస్ట్ జోన్ బిజెపి నాయకురాలు తోట సునీత అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో బండి సంజయ్ కుమార్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి, మారుతి నగర్ మున్సిపల్ కార్మికులకు బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిందం శ్రీలత, క్రాంతి, ప్రసాద్, వంశీ, అన్వేష్, సన్నీ, బంటి తదితరులు పాల్గొన్నారు.**ముగ్ధంపూర్ జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ...**కేంద్రమంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ రూరల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సైకిళ్లను బిజెపి నేత బండి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించండి...

- ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించండి
- టీటీడీ బోర్డు ఛైర్మన్ నాయుడును కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- సానుకూలంగా స్పందించిన టీటీడీ ఛైర్మన్
- అతి త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ.

**కరీంనగర్,జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లో టీటీడీ ఆధ్వర్యంలో భూమిపూజ చేసిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్.నాయుడుని కోరారు. కొద్దిసేపటి క్రితం బండి సంజయ్ తిరుమలలో టీటీడీ ఛైర్మన్ నాయుడును కలిశారు. గతంలోనూ బండి సంజయ్ టీటీడీ ఛైర్మన్ ను కలిసి ఈ అంశాన్ని ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మళ్లీ కరీంనగర్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన నిర్మాణ అంశాన్ని లేవనెత్తారు. భూమిపూజకే పరిమితమయ్యారని, ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని వివరించారు. కరీంనగర్ లో శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం కోసం లక్షలాది మంది భక్తులు ఎదురు చూస్తున్నారని, వారి ఆకాంక్షలను ద్రుష్టిలో ఉంచుకుని యుద్ద ప్రాతిపదికన ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. దీంతో పాటు హుజూరాబాద్లోని పురాతన ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాల చరిత్రను బండి సంజయ్ వివరించారు. నిధుల్లేక ఈ చారిత్రక ఆలయాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీటీడీ ఆధ్వర్యంలో ఆయా ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి సమగ్ర అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. తక్షణమే టీటీడీ తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన టీటీడీ ఛైర్మన్ నాయుడు అతి త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# స్టాండింగ్ కమిటీలో రిపోర్టర్ల పై చర్చ కంటే సమస్యలపై చర్చిస్తే బాగుండేది

- తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ
- జిహెచ్ఎంసి పరిధిలో భారీగా పెరుగుతున్న అక్రమ నిర్మాణాల వార్తలను తట్టుకోలేకనే ఆరోపణలు
- ఒక్కొక్క కార్పొరేటర్ అక్రమ నిర్మాణాలపై కోట్లకు పడగలెత్తలేదా.?
- గత ప్రభుత్వ అవినీతి కప్పిపుచ్చుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రిపోర్టర్ల పై ఆరోపణలు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి రిపోర్టర్లకు దూరం పెంచడానికి కొంతమంది ప్రజాప్రతినిధుల కుట్రనా.?
- అక్రమ నిర్మాణాలపై డిప్యూటీ జోనల్ కమిషనర్ల నిర్లక్ష్యంతో కోట్ల నష్టం
- మున్సిపల్ శాఖ సక్రమంగా నిర్వహిస్తే రాష్ట్ర బడ్జెట్ కు సరిపోయేంత నిధులు

**హైదరాబాద్,జూలై11(పీసీడబ్ల్యూ న్యూస్):** జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు రిపోర్టర్ల పై చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా మారాయని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ పేర్కొన్నారు. నకిలీ రిపోర్టర్లు ఒరిజినల్ రిపోర్టర్లు ఎలా ఉంటారు జిహెచ్ఎంసి స్టాండింగ్ సభ్యులు తెలపాలని సూచించారు. ఒక సంస్థలో పనిచేస్తున్న అందరి రిపోర్టర్లకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన కొంతమందికి ఇచ్చి చాలామందికి ఇవ్వకుండా పెద్దపెద్ద మీడియా సంస్థలు పనిచేస్తున్న రిపోర్టర్లు నకిలీ ఎలా అవుతారు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు మేయర్ తెలపాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నుండి జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న కార్పొరేటర్లు అదే ప్రజాప్రతినిధులు అనేక అవినీతి ఆక్రమాలకు పాల్పడుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ కోట్లలో సంపాదించిన విషయంపై స్టాండింగ్ కౌన్సిల్లో చర్చిస్తే బాగుండేదని నా డివిజన్లో ఎన్ని అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించిన అన్ని అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించిన అని గొప్పలు చెప్పుకుంటే దానిపై చర్చ జరిగి ఉంటే బాగుండేది కానీ వాళ్ళ అవినీతి అక్రమాలను బయటకు తీస్తున్న జర్నలిస్టులపై కక్ష సాధింపులు చేస్తూ రేవంత్ సర్కార్కు చెడ్డపేరు తీసుకొస్తున్న జిహెచ్ఎంసి కార్పొరేటర్ల పై జర్నలిస్టులు కచ్చితంగా వార్తలు రాయాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులు అంటేనే ప్రజల పక్షాన అని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి పాలకుల దృష్టికి తీసుకువెళ్లే వారదులు అన్న విషయం అధికారులు పాలకులు మర్చిపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల సమయంలో మీ వార్తలు కవర్ చేయడానికి అందరూ రిపోర్టర్లు కావాలి. మీ అవినీతి అక్రమాలను బయటకు తీస్తున్నందుకు ఇప్పుడు నకిలీ ఒరిజినల్ రిపోర్టర్ లంటూ పేర్లు పెట్టడం మీకే సాధ్యమని గౌటి రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని ఆర్ఎన్ఐ లేని పత్రికల రిపోర్టర్లు, యూట్యూబ్ ఛానల్ పేర్లతో అక్రమ నిర్మాణ దారులను వేధిస్తున్న విషయం నిజమేనని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి దానిని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఎప్పటికీ ప్రోత్సహించదని తెలిపారు. కానీ మీడియా పేరుతో అందరిని ఒకే గుడికి కింద చూడడం ఎంతవరకు సమంజసమని ప్రతి డివిజన్లో ప్రజల సమస్యలపై వార్తలు రాస్తే ఒక్క కార్పొరేటర్ కూడా ప్రజలలో తిరగలేదని కేవలం రిపోర్టర్లు ఎవరిని ఇబ్బందులకు గురి చేయకూడదన్న సదుద్దేశంతో ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యాన్ని రాయడం లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు ఉన్న కార్పొరేటర్ల పై జర్నలిస్టులందరూ వాస్తవాలు రాస్తే రాబోయే ఎలక్షన్లలో ఒక్క కార్పొరేటర్ డిపాజిట్ కూడా రాదని రిపోర్టర్లను చులకన చేస్తూ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుల సమావేశంలో చర్చించడం కాలం వృధా తప్ప ఇంకేమీ లేదన్నారు. జిహెచ్ఎంసి కార్పొరేషన్ పరిధిలో ఒక్కొక్క కార్పొరేటర్ కోట్లకు పరిగెత్తారని అదే జిహెచ్ఎంసి కి ఆదాయం తెచ్చిపెట్టే విధంగా ఒక్క కార్పొరేటర్ కూడా తన కర్తవ్యాన్ని నిర్వహించలేదని పేర్కొన్నారు. మున్సిపల్ శాఖ ఆదాయం కరెక్ట్ గా చేస్తే మన రాష్ట్ర బడ్జెట్ అంత ఉంటుందని అంత ఆదాయాన్ని పక్కదారి పట్టిస్తుంది ప్రజా ప్రతినిధులు అధికారులే అన్నారు. డిప్యూటీ కమిషనర్లు జోనల్ కమిషనర్ల అవినీతితోనే జిహెచ్ఎంసి పరిధిలో అక్రమ నిర్మాణాలు భారీగా వెలుస్తున్నాయన్నారు, జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగం ఉండి కూడా నిరుపయోగమే అన్నారు, కావాలంటే దానిపై చర్చ పెట్టాలని గౌటి రామకృష్ణ సూచించారు. జిహెచ్ఎంసి రోడ్ల మరమ్మత్తులు, వీధి దీపాలు, మొక్కల పెంపకాలు, పార్కుల నిర్వహణ, ఫుట్ పాత్ ల ఆక్రమణ ఇలాంటి అనేక సమస్యలు ఉన్నాయి, వాటిపై స్టాండింగ్ కమిటీ సభ్యులు చర్చలు జరపరు, సమస్యలు తీర్చరు కానీ రిపోర్టర్ల పై చర్చలు పేరుతో రిపోర్టర్ల మనోభావాలను దెబ్బతీయడాన్ని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. **గత ప్రభుత్వ కార్పొరేటర్లే రిపోర్టర్లపై ఆరోపణలకు ముఖ్య కారణం** గత ప్రభుత్వంలో చేసిన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ఇప్పుడు మీడియాపై రేవంత్ రెడ్డి సర్కార్ లో రిపోర్టర్లను చులకన చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రిపోర్టర్లకు మధ్య దూరాన్ని పెంచడానికి కొంతమంది కార్పొరేటర్లు ఇలా చేయడం జరుగుతుందని, అవినీతి చేసింది గత ప్రభుత్వంలో, రిపోర్టర్ల పై ఆంక్షలు పెట్టేది కాంగ్రెస్ ప్రభుత్వంలోనా.? ఇది కేవలం రేవంత్ సర్కారుపై జరుగుతున్న రాజకీయ కుట్రగా గౌటి రామకృష్ణ పేర్కొన్నారు.

# ఏజన్సీలో వ్యాపారస్తుల జీరో దందా,విచ్చలవిడి వడ్డీ దోపిడీని అరికట్టాలి

- సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గౌని ఐలయ్య



**మహబూబాబాద్ జిల్లా,జులై 11(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో ఏజెన్సీ మండలాలైన గంగారం,కొత్తగూడ,బయ్యారం తదితర మండలాల ఏజన్సీ గ్రామాలలో వడ్డీ వ్యాపారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని, అమాయక ఆదివాసీ,గిరిజన రైతు కుటుంబాలను అప్పుల ఊబిలోకి దించి వారిని కోలుకోకుండా చేస్తున్నారని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. ఈరోజు పలు మండలాలలో జరిగిన ఏజన్సీ రైతుల సదస్సులో ఐలయ్య ప్రసంగిస్తూ వ్యాపారుల ఆగడాలు అంతా యింతా కాదని, వీరి వలలో చిక్కిన వారు బయటకు రాలేక చివరకు ఉన్న భూములను అమ్ముకునే కాడికి నెట్టబడుతున్నారని అన్నారు. విత్తనాలను వ్యాపారులే రైతులకు సరఫరా చేస్తున్నారని,వీటికి బిల్లులు కూడా యివ్వకుండా నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టడం వలన దిగుబడి రాక రైతులు నష్టపోయినా కొనుగోలు బిల్లులు లేనందున నష్టపరిహారాన్ని అడిగే హక్కు కూడా వారికి లేకుండా పోతుందని అన్నారు. వ్యాపారులే రైతుల పాసు బుక్కులు తీసుకెళ్ళి సొసైటీనుండి ఎరువులను తెచ్చుకొని వాటిని అదే రైతులకు అదనపు ధరకు విక్రయిస్తున్నారని, పురుగు మందులకు,కలుపు మందులకు కూడా బిల్లులివ్వటంలేదని, వీటన్నిటికీ అధికధరలు,అపరాధ వడ్డీలు వేసుకొని రైతు పంటను వీరే తీసుకొని అందులో నుండి రికవరీ చేసుకొంటున్నారని అన్నారు. పంట దిగుబడికి ఒకటిరెండు నెలల ముందు ఇచ్చే ఎరువులకు,పురుగు మందులకు కూడా 6 నెలల వడ్డీ తీసుకొంటున్నారని, పంటకు పెట్టుబడి పెడుతున్నందున రైతు పంటను వేరే చోట అమ్మనీయకుండా బయట మార్కెట్ కంటే క్వింటాలుకు 100,200 తక్కువ రేటుకు వీరు పంటను కొంటున్నారని, అధిక వడ్డీ, అపరాధ వడ్డీతో సహా రాబట్టుకొని మిగిలిన డబ్బులను కూడా సకాలంలో యివ్వకుండా నెలల తరబడి ఆలశ్యం చేసి వారి వ్యాపారాల రొటేషన్ కు వాడుకొంటున్నారని విమర్శించారు. రైతులు బోర్ వేసుకోవాలంటే వ్యాపారస్తుడే బోరుబండిని మాట్లాడి వేయిస్తాడని, ఆబోరుకు కావాల్సిన మోటార్ ను యీయనే యిపిస్తాడని, వీటీ ఖర్చుకు డబల్ రేటు వేసుకొని, వాటికి వడ్డీ వేసుకొని రైతుల పంటలనుండి జమ చేసుకొంటాడని అన్నారు. యింకా కొందరు వ్యాపారులు ఖండామానుల దోపిడీకి కూడా పాల్పడుతున్నారని, వీరి దోపిడీ దందా గురించి ఎవరికైనా చెబితే వారికి పెట్టుబడి పెట్టబోమని బెదిరిస్తుంటారని, వడ్డీ వ్యాపారం,పంటల కొనుగోలు వ్యాపారం చేస్తున్న వీరెవరికి లైసెన్సులు లేవని అన్నారు. కోట్ల రూపాయల జీరో వ్యాపార దందాకు పాల్పడుతున్న వీరి దోపిడీని ప్రభుత్వాధికారులెవరూ పట్టించుకోవటం లేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అడ్డూ అదుపూ లేకుండా సాగుతున్న ఈ దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. గతంలో విప్లవ పార్టీ ఆధ్వర్యంలో రద్దయిన వడ్డీ వ్యాపారుల దోపిడీ తిరిగి తలెత్తడమే కాకుండా ఏజన్సీ వాసులను పీల్చి పిప్పి చేస్తున్నదని, ఈ దోపిడీని అరికట్టడానికి ఏజన్సీ రైతాంగం ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. గిరిజన ఆదివాసి రైతులను తమ కంబధ హస్తాల్లో బందించి, వారిని నిలువు దోపిడీ చేస్తున్న జీరో వ్యాపారుల దందాను అడ్డుకోవటానికి దశల వారీ ఆందోళనకు సిద్ధం కావాలని ఆయన పార్టీ శ్రేణులకు,ప్రజలకు పిలుపునిచ్చారు.



# పోగొట్టుకున్న సెల్ ఫోన్ తిరిగి అందజేసిన ఎస్ఐ శ్రావణ్ కుమార్

**చిట్యాల, జులై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా. కాలేశ్వరం పుష్కరాలు ఏర్పాటు చేసిన సందర్భంగా. చిట్యాల మండలం నవాబు పేట గ్రామానికి చెందిన తీగల నాగరాజు సరస్వతి పురుష్కరాలకి వెళ్లి వస్తున్న సమయంలో తన సెల్ ఫోన్ మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయిందని చిట్యాల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కానిస్టేబుల్ లాల్ సింగ్. సీఈఐఆర్ ఫోర్జర్ లో పొందుపరిచి మొబైల్ ని గుర్తించగా శుక్రవారం రోజున చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్. తీగల నాగరాజుకు. అందించడం జరిగింది.

# బండి సంజయ్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు






- ఖమ్మంలో రక్తదానం, అన్నదానం
- గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ
- బీజేపీ నేతల మానవతా కార్యక్రమం

**ఖమ్మం, జూలై 11 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కేంద్రమంత్రి , కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఖమ్మం నగరంలో విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సామాజిక బాధ్యతను ప్రతిబింబించేలా పార్టీ నేతలు పలు సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజల్లో మానవతా సందేశాన్ని విస్తరించారు. ఈ సందర్భంగా ఖమ్మం రక్షా హాస్పిటల్లో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. మహిళా ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు, వైద్య నిపుణులు గర్భిణీలకు ప్రొటీన్లు, విటమిన్లతో కూడిన ప్రత్యేక పౌష్టికాహారాన్ని అందజేశారు. అనంతరం అదే హాస్పిటల్ ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి యువతను రక్తదానానికి ప్రోత్సహించారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేసి సేవా కార్యక్రమాన్ని మరింత ఉజ్వలంగా మార్చారు. అదేవిధంగా ఖమ్మం నగరంలోని కాలువొడ్డు ప్రాంతంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజలకు ఉచితంగా భోజనం అందిస్తూ, పేదల పాలిట ఆదరణీయంగా నిలిచారు. అన్నదానం అనంతరం బండి సంజయ్ జన్మదిన కేక్ను కట్ చేసి కార్యకర్తల మధ్య ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమాల్లో భాజపా జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. “బండి సంజయ్ ప్రజల ఆత్మవిశ్వాసానికి చిహ్నం. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరవ్వాలనే ఆయన ఆశయాన్ని మనమంతా నెరవేర్చాలి,” అని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్, సన్నీ, ఉదయ ప్రతాప్, డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షులు, కార్యకర్తలు, పలువురు జిల్లా, రాష్ట్ర నాయకులు ఈ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలి

- ఎమ్మార్పీఎస్.ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ




**చిట్యాల, జులై11 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నవాబుపేట గ్రామంలో పది సంవత్సరాల క్రితం మాజీ సర్పంచ్ దొంతుల చందర్ హయాములో ఎస్సీ కమ్యూనిటీ హాలు బేస్ మెంట్ లెవల్ పిల్లర్లు పోసి వదిలిపెట్టారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఎస్సీ కమ్యూనిటీ హాల్ కోసం సి డి ఎఫ్ నిధులు నుండి పది లక్షల రూపాయలు మంజూరు చేసినారు ఇప్పటివరకు గత ప్రభుత్వంలో హయాంలో కమిటీ హాల్ నిర్మించలేదని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిర్మాణ పనులు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు రాజ పోశయ్య. రాజయ్య.సురేష్ రాజు. రవి.రాములు భద్రయ్య. రాము. దుర్గయ్య లక్ష్మయ్య. పోశయ్య కుమారు చేరాలు సూర్యకిరణ్. సాంబయ్య సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేసిన నిరాధార, అసత్య ఆరోపణలను ఖండించిన నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్: కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి





**కరీంనగర్ టౌన్ జూలై 11(పిసి డబ్ల్యూ న్యూస్):** మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నిన్న నగరంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ పార్టీపై మరియు ప్రభుత్వంపై చేసిన నిరాధార, అసత్య ఆరోపణలను ఖండిస్తూ నేడు నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నేడు డిసిసి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గంగుల కమలాకర్ వ్యాఖ్యలు అసూయ, బాధ, అధికారం కోల్పోయామనే బాధలో నిరాధార ఆరోపణలు చేశారు. బిఆర్ఎస్ నేతలు చేసిన నిరాహార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. కరీంనగర్లో అభివృద్ధి పేరిట విధ్వంసం చేశారు. అవినీతిలో కొడుకు పోతున్న అప్పటి ప్రభుత్వాన్ని నిద్ర లేపడానికి గతంలో మేమే పోరాటం చేశాం. 640 రెండు పడక గదుల ఇళ్లను పూర్తి చేయలేదు. కరీంనగర్ నియోజక వర్గంలో త్వరలోనే 3500 ఇల్లు ప్రతి సంవత్సరం ఇస్తాం. పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగింది. కొన్ని సాంకేతిక కారణాలతో లిస్ట్ ఆగిపోయింది. మున్సిపల్ గెస్ట్ హౌస్ మీద మేము పోరాటం చేశాం, 80 లక్షలతో అంచనాలు సిద్ధం చేస్తున్నాం. త్వరలోనే సుందరీకరణ చేస్తాం. సుడా నిధులతో నియోజక వర్గంలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తున్నాం. రోడ్ పనులను మధ్యలో వదిలేశారు, భావితరాలకు ఉపయోగపడకుండా చేసిన బిఆర్ఎస్ తీరును ప్రజలు గమనిస్తున్నారు. 42 శాతం బీసీ లకు రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉంది. అందులో భాగంగానే ఆర్డినెన్సు ఇచ్చారు, గత ప్రభుత్వంలో బీసీ మంత్రిగా వున్నారు. మీ హయాంలోని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణాలు పూర్తి కాలేదు, షాటలో తోడు పోసి కుక్కలకు కొట్లాట పెట్టారు, అప్పుడు ఆందోళన చేసింది మేమే ఇప్పుడు అభివృద్ధి చేస్తుంది మేమే సుడా పరిధిలో జరుగుతున్న పనులు గంగుల కమలాకర్ నీకు కనబడటం లేదా..? నీ హయంలో చేసిన పనులు ఒక్కటైనా నాణ్యతతతో ఉన్నాయా..? ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ ఇస్తాం, కరీంనగర్ లో కొంత టెక్నికల్ ప్రాబ్లం వచ్చింది, వర్షాకాలం కంటే ముందే కొంత కరువు ఏర్పడితే దాన్ని రాజకీయం చేస్తున్నారు, జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారితో పాటు జిల్లా మంత్రులు అభివృద్ధిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు, ప్రజా సేవలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తున్నారు, అభివృద్ధిపై సంక్షేమంపై మాట్లాడాలి తప్ప అనవసర ఆరోపణలు చేస్తూ కొత్త సంస్కృతికి చేర తీయవద్దు, గతంలో టిఆర్ఎస్ పాలనలో అద్భుతాలు జరిగినట్టు ఇప్పుడు ఆగిపోయినట్టు హాస్యాస్పదంగా మాట్లాడడం తగదు బిఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసి ఇప్పుడు మాకు నీతులు, సూక్తులు చెప్పవద్దు కేబుల్ బ్రిడ్జి విషయంలో ప్రజాధనాన్ని వృధా చేసిన ఏ ఒక్కరిని వదలం కేబుల్ బ్రిడ్జి కి సంబంధించి 6.30 కోట్లతో లైటింగ్ ఏర్పాటు చేసి కనీసం భద్రతా ప్రమాణాలు పాటించలేదు, కేబుల్ బ్రిడ్జి దీపాలు వెలుగకుండా చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే టెండర్లు పిలువకుండా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణం చేపట్టిన మీరు కాదా..? నగరంలో అవినీతి విధ్వంసం చేసింది మీరు కాదా.. వైద్య వృత్తిలో ఉండి వృత్తిరీత్యా లక్షల రూపాయలు సంపాదించుకునే అవకాశం ఉన్నప్పటికీ సీనియర్ వైద్యునిగా, సర్జన్ గా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న మానకొండూరు ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కేవలం ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో మాత్రమే రాజకీయాల్లోకి రావడం జరిగిందని, అలాంటి వ్యక్తిపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేస్తున్న అసత్య, నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపినారులకు, వ్యక్తిగత దూషణలకు పోకుండా అభివృద్ధిపై మాట్లాడాలని పేర్కొన్నారు. మీడియా సోదరులకు ఇండ్ల స్థలాల విషయంలో హడావిడిగా మీరు చేసిన చర్యల వల్ల ఈరోజు వారికి స్థలాల కేటాయింపులు జాప్యం జరుగుతుంది, మీడియా సోదరులందరికీ త్వరలోనే ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తాం సిఎస్ఆర్ నిధులకు సంబంధించి కేంద్రమంత్రి బండి సంజయ్ సైకిల్ ఇస్తే అవి ఆయన సొంత డబ్బులుగా ఇచ్చినట్లు మోడీ గిఫ్ట్ అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు, ప్రభుత్వానికి సంబంధించిన నిధులను బాధ్యత గల ప్రజాప్రతినిదిగా ఎవరైనా ప్రజల కోసం ఖర్చు చేయవలసింది, ఈ విషయంలో గొప్పగా చెప్పకుండా ప్రయత్నంలో భాగంగా కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయి ఒక విద్యార్థి సైకిల్ పై పడి తీవ్ర గాయాల పాలై సిమ్ హాస్పిటల్ లో అడ్మిట్ అయినాడు, ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ కొరివి అరుణ్ కుమార్, బానోతు శ్రావన్ నాయక్, నాయకులు సర్దార్ ధన సింగ్, కుర్రపోశయ్య జొన్నల రమేష్, హస్త పురం రమేష్, రాజ్ కుమార్, మాసం ఖాన్, గాలి అనిల్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న జనాభా.. తగ్గుతున్న వనరులు




జనాభాకు, పర్యావరణానికి ప్రత్యేక సంబంధం ఉన్నది. విశ్వంలో మూడొంతులు నీరు ఉంటే ఒక వంతు భూమి ఉంది. జనాభా ఇంతై%ా% ఇంతింతై%ా% అన్నట్లుగా పెరిగిపోతే జగమంతా జనమయమైతే ఏం జరుగుతుం ది భూమాత భారం ఎంతని మోస్తుంది పర్యావరణ, వాతావరణ, వనరుల స్థితిగతులు ఏమవుతాయి ప్రజల జీవన ప్రమాణాల పయనం ఎలాగుంటుంది అంతా అగమ్యగో చరం. ప్రమాదకరం. ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలి. అధిక జనాభా వల్ల కలిగే దుష్ఫలితాల నివారణ పథకాలు, దిద్దుబాటు చర్యలు, కట్టుబాట్లను కనుగొనాలి.ఆధునిక కాలంలో మానవ వనరులకు చాలా ప్రాధాన్యత పెరిగింది. పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా వనరులు పెరగడం లేదు. ముఖ్యంగా సహజ వనరులు రోజురోజుకూ తగ్గిపోతున్నాయి. 1987 'జులై 11' న ప్రపంచ జనాభా ఐదు బిలియన్లకు చేరుకుంది. ఆ రోజును 'ప్రపంచ జనాభా దినం' గా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. ఇక 1989 నుండి క్రమం తప్పకుండా ప్రతి ఏడాది జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. నానాటికీ పెరుగుతున్న జనాభా.. తద్వారా తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించేందుకు, వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించడమే 'ప్రపంచ జనాభా దినోత్సవ' ఆశయం. 2008 జూన్ 28 నాటికి ప్రపంచ జనాభా 6.7 బిలియన్ల వద్ద ఉండగా, 2012 నాటికి ఏడు బిలియన్లను చేరుకుందని ఐరాస తెలిపింది. మరో యాభై ఏళ్లలో ప్రపంచ జనాభా 9 బిలియన్లను చేరే అవకాశముందని కూడా సమితి పేర్కొంది.కాగా.. అమెరికా 304 మిలియన్ల మంది జనాభాతో మూడో స్థానంలో ఉండగా%ా% భారత్, చైనాలు మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. పెరుగుతున్న జనాభాలో అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలక పాత్ర పోషిస్తున్నట్లు ఈ సందర్భంగా సమితి అభిప్రాయపడింది. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలు వచ్చే 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం శాతాన్ని ఆక్రమిస్తాయని సమితి తెలిపింది. భూమండలంలో మానవజాతి అతి వేగంగా పెరిగిపోతున్న నేపథ్యంలో జనాభా నియంత్రణ, స్థిరీకరణ లాంటి అనేక విషయాలపై జనంలో అవగాహన పెంచడం, చైతన్యం తీసుకురావడం ఈ ఉత్సవ ముఖ్యోద్దేశం. జగత్తులోని జీవరాసులలోకెల్లా మానవజాతి అత్యంత తెలివైనది.మానవుడు తను జీవించడానికి ప్రకృతి సిద్ధమైన వనరులను, భూ, జల సంపదను వాడినంతగా ఈ జగత్తులో మరే ప్రాణి వాడదు. అంతేకాదు. మానవజాతి తన మనుగడ కోసం, అవసరాల కోసం, విలాసాల కోసం ఇతర ప్రాణులను కూడా సహజ వనరులతోపాటు సమూహంగా నాశనం చేయగలదు. మానవుడు తన అవసరాలు, విలాసాల కోసం అద్భుతాలను సృష్టిస్తున్నాడు. ఈ పరివర్తన వెనుక ప్రకృతి వనరుల నిర్మూలనలు, పశు, పక్ష, వృక్ష జాతి వినాశనలు, బలి దానాలు దాగి ఉన్నాయి అన్న నగ్నసత్యాన్ని విస్మరించకూడదు. జనాభాకు, పర్యావరణానికి ప్రత్యేక సంబంధం ఉన్నది. విశ్వంలో మూడొంతులు నీరు ఉంటే ఒక వంతు భూమి ఉంది.జనాభా ఇంతై%ా% ఇంతింతై%ా% అన్నట్లుగా పెరిగిపోతే జగమంతా జనమయమైతే ఏం జరుగుతుంది భూమాత భారం ఎంతని మోస్తుంది పర్యావరణ, వాతావరణ, వనరుల స్థితిగతులు ఏమవుతాయి ప్రజల జీవన ప్రమాణాల పయనం ఎలాగుంటుంది అంతా అగమ్యగోచరం. ప్రమాదకరం. ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలి. అధిక జనాభా వల్ల కలిగే దుష్ఫలితాల నివారణ పథకాలు, దిద్దుబాటు చర్యలు, కట్టుబాట్లను కనుగొనాలి. ఈ ఆలోచనలు ప్రపంచ గణాంక శాస్త్రవేత్తలను, జనాభా నియంత్రణ నిపుణులను సుమారు అర్ధశతాబ్దం క్రితమే జాగరూకల్ని చేసాయి. అప్పటి నుంచి ప్రపంచ జనాభాను కట్టుదిట్టం చేయాలని, తద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచాలని ప్రపంచ దేశాలలో చర్యలు మొదలైనాయి.హద్దూ, అదుపు లేకుండా పెరిగే ప్రపంచ జనాభాను పరిశీలిస్తే ఎంతటి ప్రమాద స్థాయికి చేరుకుందో బోధపడుతుంది. తాజా గణాంకాల ప్రకారం ప్రపంచ జనాభా గడియారం ప్రకారం ప్రతి సెకనుకూ ఐదుగురు పుడుతున్నారు. ఇద్దరు చనిపోతున్నారు. అంటే ప్రపంచంలో భూమి మీద ప్రస్తుతం ఒక సెకెండుకు సగటున ముగ్గురు పెరుగుతున్నారన్నమాట. ఇంకా లోతుగా పరికిస్తే నిమిషయానికి 180 మంది, గంటకు 10,800 మంది, రోజుకు 2,59,200 మంది ప్రతి ఏడాదికి 9,46,08,000 పెరిగిపోతున్నారు. మరో పక్క భూ సంపద క్షీణిస్తున్నది. 2011 మార్చి 1వ తేదీ నాటికి మన దేశ జనాభా 121,01,99,422. అందులో పురుషులు సుమారు 62 కోట్లు కాగా, స్త్రీలు సుమారు 58 కోట్ల పైచిలుకు మాటే. ఇంకో వాస్తవం గత పదేళ్ళకాలంలో మన దేశ జనాభా 18.1 కోట్లు పెరిగింది. మన దేశ జనాభా అమెరికా, ఇండోనేషియా, బ్రెజెల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, జపాన్ దేశాల మొత్తం జనాభాతో సమానం. మన దేశం జనాభా పెరుగుదల ఇదే రీతిలో కొనసాగితే 2025 నాటికల్లా అధికారింకంగా భారత్ చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభాగల దేశంగా ఆవిర్భవించడం తథ్యం అని అమెరికా గణన సంస్థ వెల్లడించింది. సత్వరమే భారత్ దిద్దుబాటు చర్యలు, జనస్థిరీకరణ, నియంత్రణకు పూనుకోవాలి లేదా ఆఫ్రికా దేశాల మాదిరి ఆకలి, దారిద్ర్యం, కరువు రక్కసులు పడగలిప్పడం అనివార్యం అనడంలో మరో మాట లేదు. 2024లో ప్రపంచ జనాభా 8.1 బిలియన్లుగా వుంది.ప్రపంచంలోనే కుటుంబ నియంత్రణ పథకాలను అధికారికంగా ప్రవేశపెట్టిన దేశం మన దేశమే. 1950లోనే కుటుంబ నియంత్రణ కోసం నూతన సూత్రీకరణాలను చేసి లక్షలు, కోట్లు ఖర్చు చేసింది. అయినా ఆశించిన ఫలితాలు సాధించలేకపోయాం.

# మాదిగలు మహారాజులు, జాంబవంతుని వారసులు






హిందు పురాణాలలోని సంకల్ప మంత్రంలో 'జంబుద్వీపే భరతవర్షే భరతఖండే పదాలు ఉచ్చరింస్తారు. వీటి ప్రకారం ఒకప్పుడు జంబుద్వీపం, అందులో భారతదేశం భాగమని అర్థమవుతుంది. మరి ఈ జంబూద్వీప భూమండలానికి తొలి మూలపురుషుడు, జాంబవ మహాచక్రవర్తి అని 'జాంబవ ఇతిహాసం' చెబుతున్నది. ఇది డక్కలి వారి మౌఖిక జానపద చరిత్ర. జాంబవంతుడు ఈ భూమికి ఆది దేవుడు, మహాప్రభువు, మహారాజు.ఈ దేశాన్ని మొదట జంబూద్వీపం అనే వారని జానపద ఇతిహాసం, మౌఖిక చరిత్ర, శాస్త్రీయ పరిశోధనలు, చరిత్రకారులు, విదేశీ సాహిత్య ఆధారాలు చెబుతున్నాయి. ఈ నేలకు మొదటగా పేరు పెట్టింది మాదిగ జాతి బిడ్డని, మన ఉనికిని, గొప్పతనాన్ని చాటిచెపుతున్నాయి. నేటి మాదిగలు జాంబవంతుని వారసులు, జాంబవంతుని వారసత్వంగా వచ్చిందే ఈ మానవజాతి. అందుకే సమస్త మానవాళి గురించి జరిపే ప్రపంచ జనాభా దినోత్సవ రోజైన జులై 11 జాంబవంతుని జయంతినీ మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్నారు. జంబుద్వీపం అంటే కేవలం భారత ఉపఖండమే కాదు. ఇందులో ఆసియా, ఐరోపా, ఆఫ్రికా, ఉత్తర అమెరికా ఉండేవి.భరతవర్షం అని పిలబడే భారతదేశం కూడా భాగమే. భారతదేశం ఈజిప్టు, అఫ్ఘానిస్తాన్, బలుచిస్తాన్, ఇరాన్, సుమేరియా, క్యాస్పియన్ సముద్రం వరకు వ్యాపించి ఉండేది. జంబుద్వీపానికి మొదటి పాలకుడు జాం బవంతుడు.ఆయనే భూమిపై మానవ నాగరికతను, సంస్కృతిని, విలువలను నెలకొల్పాడని చరిత్ర చెబుతుంది. స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావాన్ని నేర్పిన గొప్ప మహనీయుడు. గణతంత్ర విలువల ద్వారా రాజ్యాన్ని పాలించిన రాజు. మనుషులకు ఆహారాన్ని, ఆరోగ్యాన్ని అందించిన గొప్ప దేవుడు. కుల, మత, వర్ణ భేదాలు లేకుండా మనుషుల మధ్య ప్రేమను నింపి, మానవ విలువలతో రాజ్యాన్ని ఏలాడు. స్త్రీలను గౌరవించే మాతృస్వామ్య వ్యవస్థ కేంద్రంగా జాంబవ చక్రవర్తులు రాజ్యపరిపాలన చేసేవారు.